## అంబేద్కర్ అందరి వాడు : బోరంచలో అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ : ఎమ్మెల్యే పి.సంజీవ రెడ్డి



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 25 :
బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జడలో ప్రతి ఒక్కరూ నడుసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవ రెడ్డి అన్నారు ఆదివారం మానూర్ మండలం బోరంచ గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరి వాడని ఆయన అన్నారు ఆయన అడుగు జడలో ప్రతి ఒక్కరూ నడుసుకోవాలని అన్నారు ఆయన రాజ్యాంగని రచించి రిజర్వేషన్ తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులు నింపారని యువకులు ముందుకు వెళ్లాలని మంచి విద్యా , ఉపాధి అవకాశాలు పొందాలని అన్నారు మహిళలు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య రిటైర్డ్ టీచర్ , గుర్రపు మచ్చేందర్ మక్సూద్,దుర్గాప్రసాద్, సంగన్న న్యాయవాది గుండు పటేల్,దీపక్ రెడ్డి, అఖిలేష్ రెడ్డి, మల్లప్ప, దిలీప్ రెడ్డి, శ్రీకాంత్,ఆనంద్, తుకారాం, గ్రామస్థులు, అంబేద్కర్ యువజేన సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా యాత్రలు నిర్వహించడం అద్భుతం

### 122వ మన్కి బాత్ ప్రోగ్రాం లో పాల్గొని మోదీ ప్రసంగం వింటున్న బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో 122వ మన్కి బాత్ ప్రోగ్రాం లో పాల్గొని మోదీ ప్రసంగం వింటున్న పట్టణ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై యువత కూడా పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా యాత్రలు నిర్వహించడం శుభసూచకంగా మాట్లాడుతూ స్వయం శాఖ సంఘాలు మరియు చేతివృత్తులను ప్రోత్సహించడం గురించి అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేస్తూ వ్యవసాయ వినియోగంలో డ్రోన్లను ఉపయోగించడం సమర్థిస్తూ సంగారెడ్డి మహిళలు వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించడం కొనియాడారు అలాగే యోగా దినోత్సవం భారత ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి మహేష్ రేగుల శ్రీకాంత్ అన్నం నరసయ్య బిజెపి సీనియర్ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్యాస దేవేందర్ ఆర్మీ జవాన్‌ను ఘనంగా సన్మానం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్మ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

తమ కుటుంబ సభ్యులను సన్నిహితులను వదిలి...దేశ రక్షణ కోసం అహర్నిశలు పనిచేసస్తూ.. సిక్కిం చైనా బార్డర్లో విజయవంతంగా ముగించుకొని స్వగ్రామానికి చేరుకున్న సోమర్పేట్ గ్రామానికి చెందిన క్యాశ దేవేందర్ ఆర్మీ జవాన్ ని శనివారం స్థానికులతో కలిసి ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. దేశ రక్షణ కోసం.. తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఇలాంటి దేశ సైనికులకు నా చేతుల మీదుగా చిన్న చిరు సత్కారం చేయడం.. ఎనలేని సంతోషాన్ని ఇచ్చింది.. ఇలాంటి దేశ సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని.. భవిష్యత్తులో వారు ఇలాంటి సింధూర విజయాలు సాధించాలని.. పాకిస్తాన్ వంటి శత్రు దేశాలకు, భారత్ వైపు కన్నెత్తి చూసే ఉగ్ర మూకల భరతం పట్టాలని.. నా దేశం వైపు కన్నెత్తి చూస్తేనే వణికేలా చేసి, భారత త్రివిధ దళాల సత్తా చూపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలియజేసిన కురుమ సాయిబాబా.

## నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సుజాత రాజు గార్ల పుత్రిక నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న .ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా . ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలాగే అన్నారు సాగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పేదల గ్రామీణ పాఠశాలలపై ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలి

### .కామన్ విద్యా విధానం అమలు చేయాలి
### .విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి
### . ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరిట పాలన సాగిస్తున్నామని పేరుకే చెప్తున్నారు కానీ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలో అనేక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయి వర్షాకాలం వస్తే భవనాల స్లాబులు పెచ్చులు ఊడిపోతాయని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు టాయిలెట్స్ సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు ఇలాంటి అధ్వాన్న పరిస్థితి మూలంగా గ్రామీణ విద్యార్థులు ప్రతి ఏటా చదువుకు దూరమయ్యే వారి సంఖ్య పెరుగుతున్నది ప్రభుత్వం తక్షణమే పాఠశాల భవనాల పునరుద్ధరణ మౌలిక వసతుల కల్పన చేయాలని అన్నారు భవిష్యత్ తరాలకు నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను అందించే ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్య పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం ఆధునిక టెక్నాలజీ అంది పుచ్చుకునే స్థాయిలో విద్యాబోధనను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలి అప్పుడే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అవుతుందని అన్నారు ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు అనేక రకాల ఫీజుల పేరిట ఎల్కేజీ స్థాయిలోనే వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో నోట్ బుక్స్ యూనిఫామ్స్ ఆఖరికి బూట్లు సాక్సులు మొదలగు వాటిని అన్నిటిని వారే అధిక ధరలకు విద్యార్థులకు విక్రయిస్తూ వ్యాపార కేంద్రాలుగా అవతారం ఎత్తుతున్నాయి ఈ విధానాలపై ప్రభుత్వం సరైన పర్యవేక్షణ చేసి ఇలాంటి చర్యలు పాల్పడిన పాఠశాలను సరైన రీతిలో శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణపై దృష్టి సారించి విద్యారంగంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఆధిపత్యాన్ని తగ్గించాలని అన్నారు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పేద విద్యార్థులకు శాపంగా మారుతుంది అందుకు నిదర్శనమే బడ్జెట్లో సైతం విద్యకు నామమాత్రపు కేటాయింపులు చేయడం తెలంగాణ ప్రభుత్వం పేదల విద్యపై వివక్షపూరిత వైఖరి మార్చుకొని విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి పేదలకు న్యాయం చేయాలి రాష్ట్రవ్యాప్తం గా కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలన్నారు లేదంటే రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని ఈ విద్యా సంవత్సరం నుండి ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో విద్య అందే విధంగా కృషి చేయాలని బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు ఎత్తివేత మానుకోవాలి

### - గురుకుల కళాశాల ఎత్తివేత దళిత విద్యార్థులకు తీవ్ర నష్టం
### - కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నరసింహులు



నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 25 :
సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్ కళాశాలలు ఎత్తివేత నిర్ణయాని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో దళిత పేద విద్యార్థులకు తీవ్రని నష్టం జరుగుతుందని కెవిపియఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆదివారం నారాయణఖేడ్ లో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కార్యకర్తల సమావేశం జరిగింది.
ఈసందర్భంగా కొతారి నర్సింలు మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 జిల్లాలో 12 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేతకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అనాలోచిత నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రాయికోడ్ గురుకుల కళాశాలను ఎత్తివేత, కొండాపూర్ బైపిసి, జహీరాబాద్ ఎమ్మెల్టి, సింగూర్ ఒకే, హత్నూర ఫార్మా టెక్నాలజీ, బైపీసీ గ్రూపుల ఎత్తి వేతకు ప్రయత్నిస్తుందని అన్నారు. దీంతో పేద మంది విద్యార్థులు తీవ్ర నష్ట పోతారని అన్నారు. కళాశాలలు కోర్సుల ఎత్తివేతను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, సామాజిక సంఘం నాయకులు కొటారి లలాప్ప, నాందేవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో దేవస్థాన ఆలయ ఈఓకి విజ్ఞాపన పత్రం

### కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై విజ్ఞాపన పత్రం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థాన ఆలయ ఈఓకి రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు ఆధ్వర్యం లో కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులను ఎ సెక్షన్ వారిని ఆ సెక్షన్ లోనే విధులు నిర్వర్తించేలా చూడాలని ఇతర సెక్షన్ల బాధ్యతలు ఇవ్వడంతో గందర గోళానికి గురవుతున్నారని అన్నారు. భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్నందున అదనపు సిబ్బందిని నియమించాలని 8 గంటల పనివిధానం అమలుపరచాలని దేవాలయంలో 8 గంటల పనివిధానం అమలు జరగడంలేదని,రెండు షిఫ్టులు మాత్రమే ఉన్నాయని అదనంగా పని చేసే వారికి అదనపు వేతనం చెల్లించాలని కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నేషనల్ పే స్కేల్ చెప్పిన విదంగా 26 వేల వేతనం ఇవ్వాలని అప్పుడే రాజ్యాంగం లో చెప్పినట్టు సమానపనికి సమాన వేతనం నిజమౌతుందని కార్మికులకు ఈఎస్ఐ పీఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రమాదభిమా 10 లక్షలు ఇవ్వాలని దేవస్తానమే ఐడి కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో వడ్లూరి కేతవ్వ తాళ్లపెల్లి లచ్చవ్వ ఆరెల్లి దేవవ్వ కడకుంట మల్లేశ్వరి గంగాధర.వరవ్వ, శంకర్ పెంట. సరోజన సముద్రాల బాగ్యాలక్ష్మి,సింగారం అరుణ పెంట. లక్మి విజయ ఎదురుగట్ల లచ్చవ్వ గుడిసె.రాజమని తదితర దేవస్థాన పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న స్వామి సన్నిధిలో ఉప్పల కుటుంబం



నీలగిరి వార్త:-
కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శక్తి, భక్తి, జ్ఞానం, నిశ కలవిన మహావీరుడు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని ప్రజలందరూ ఆనందంగా, ఆరోగ్యం గా, శాంతిగా ఉండాలని సమస్త విఘ్నాలను తొలగించి, విజయ మార్గంలో ముందుకు నడిపించే ఆంజనేయుడి కృప అందరిపై ఉండాలి అని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయనఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులు అందరూ పాడి పంటలతో సుఖ సంతోషా లతో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఐవిఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న గారు, కుమారుడు సాయి కిరణ్, కోడలు శర్వరీ ,చిన్న కుమారుడు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ జగదాంబ మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్" విగ్రహా ప్రతిష్ఠాపన

### మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా (మానాల)లో జరుగుతున్న "శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్" విగ్రహ ప్రతిష్ఠాపన మహొత్సవంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం ఎంపీపీ గంగం స్వరూప- మహేష్, రుద్రంగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేగావత్ తిరుపతి మాజీ వైస్ ఎంపీపీలు రాజారాం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్యాంసుందర్ జూల భూమన్న తిరుపతి కిరణ్ భూమేష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి మంచే రాజేశం, గంగం గంగారెడ్డి మాజీ వార్డ్ మెంబర్ చెప్యాల గణేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ దుబ్బ రవి మరిగడ్డ నరేష్, ఉప్పులూటి గణేష్ కొడిగంటి శ్యామ్ తదితరులు.

## సిఎం సహాయనిధి పేదలకు ఎంతో అండ

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నీలగిరి వార్త ,మే 25:
సిఎం సహాయనిది పేదలకు ఎంతో అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పీ. సంజీవ రెడ్డి అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బీబీపేట గ్రామానికి చెందిన శోభాకుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎం సహాయనిది రూపాయలు 25000ల చెక్కును అందజేశారు. అదే గ్రామానికి చెందిన అంజిరెడ్డికి రూ .20000వేల చెక్కును అందజేశారు. ప్రభుత్వం పేదల వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు నిధులు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంగన్న, %ం౩% సెల్ నాయకులు బండారి సాయిలు, మల్లేశం, మాజీ ఎంపీపీ, సంగమేశ్వర సెట్, అంజయ్య మాజీ సర్పంచ్, సంగయ్య మాజీ ఉప సర్పంచ్, రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబంనికి తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం అందజేత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

### మాజీ కౌన్సిలర్ బింగి రామాంజనేయులు (రాంబాబు)
### బాబు అంటే భరోసా



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం పద్మ నగర్‌కు చెందిన కూచన వెంకటవ్వ ఇటివల ఆకల మరణం చెందగ స్థానిక మాజీ కౌన్సిలర్ బింగి రామాంజనేయులు రాంబాబు వారి కుటుంబ సభ్యులని పరమర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేస్తు తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం అందజేసి ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి నేనున్నానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న కుటుంబం సభ్యులు వార్డు ప్రజలు మాట్లాడుతూ 25 వ వార్డులో నిరుపేదలైన నేత కార్మికులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న బింగి రాంబాబుకు వార్డు ప్రజలు వారి బంధువులు అభినందించారు.

## స్వామి వారికి నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయలు విరాళం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి నిత్యాన్నదాన సత్రానికి లక్ష రూపాయలు విరాళం ఏఈఓ శ్రావణ్ కుమార్ కు చెక్కు అందజేసిన ముస్తాబాద్ మండలం రాజక్కపేట గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రాజిరెడ్డి సరిత కుటుంబ సభ్యులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న మా విలవేల్పు స్వామివారి దర్శనానికి ప్రతి ఏటా వస్తుంటామని వారు తెలియజేశారు వారి వెంట వారి కుటుంబ సభ్యులు ఉమ మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

## మంత్రి సునీల్ తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కోశాధికారి మరణానికి సంతాప సభ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బోనగిరిలోని కాచరాజు మినీ హాల్ లోస్వర్గీయ కీర్తి శేషులు మంత్రి సునీల్ తెలంగాణ రాష్ట్రబ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కోశాధికారి మరణానికి ఈ రోజు నుండికర్మలుప్రారంభమైన సందర్భంగా యాదాద్రి భువనగిరి లో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మంత్రి సునీల్ని తలుచుకుంటూ వారి మరణానికి సంతాపం తెలుపుతూవారితో గడిపిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి కి శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ కు వ్యవస్థాపక అధ్యక్షుడిగా నాకు ఎల్లవేళలా నా వెనుక ఉండికుడి భుజం లా ఉంటూ అనేక విషయాలలో చురుకుగా పాల్గొని మాకంటే చిన్నవాడు అస్తమించాడు. అని కన్నీటి పర్యంతమయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కానాల శ్యాంసుందర్ రావు, చందుపట్ల విశ్వేశ్వరరావు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాదరాజు ఉమా శంకర్ రావు , జిల్లా అధ్యక్షులు ఆకవరం రమేష్ మరియు ప్రధాన కార్యదర్శి దానంరామేశ్వరరావు ,కాచరాజు విజయలక్ష్మి. కార్యక్రమంలో పాల్గొని మంత్రి సునీల్ తోతమకున్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ .కన్నీటితో వారికి నివాళులు అర్పించారు.

## అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**డీఈఓ ప్రకటనలు కాదు చర్యలు తీసుకోవాలి: నీల నాగరాజ్**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు: సభావత్ వినోద్ నాయక్**

**గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా కొత్త పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి.ఎలాంటి అనుమతులు లేకుండా,మౌలిక సదుపాయాలు లేకున్నా కార్పొరేట్ పాఠశాలల పేరుతో,అలాగే పాత పాఠశాలల నూతన బ్రాంచ్ ల పేరుతో ప్రారంభం అవుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అధిక ఫీజుల దోపిడే ధ్యేయంగా కనీస సౌకర్యాలు కూడా లేకుండా రద్దీ గా వుండే ప్రదేశాల్లో,అపార్టుమెంట్ల లో,అనుమతులు లేకుండా ప్రారంభిస్తున్నారు.

డీఈఓ,ఎమ్ఈఓలు ప్రకటనలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిపోయింది.అనుమతులు,మౌలిక సదుపాయాలు, విద్యాహక్కు చట్టం ప్రకారం సరియైన వసతులు లేని పాఠశాలల గుర్తించి వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు.అలాగే పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసికొకపోతే ఏంఈఓ లను మేము తీసుకెళ్లి గుర్తింపు లేని వాటికి తాలాలూ వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్,రాజేందర్,నీమా నాయక్, శ్రీధర్,మోహన్,రవి,అరవిందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవమైన నాగం సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లారెడ్డి కి చెందిన దేవుని పల్లి గ్రామానికి చెందిన నాగం సురేందర్ ఎన్నిక అయినందున బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అదిమూలం సతీష్ కుమార్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్ల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి నాగం సురేందర్ అని కొనియాడారు అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న ఆశిష్యులతో రెండవసారి జిల్లా అధ్యక్ష పదవి చేపట్టారని అందుకు మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్నకు రుణపడి ఉంటానని సతీష్ కుమార్ తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు.ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు నర్సింలు ఎరుకల సాయిలు శ్రవణ్ ఇమ్రాన్ దయాకర్ గోపాల్ అరవింద్ గౌడ్ మనోజ్.

## వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న కురుమ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చూడ సంజీవులులి అన్నగారి పెళ్లిరోజు సందర్భంగా ఈరోజు వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం శ్రీనివాస్, భాగేష్, రామానంద్ ,ధనుంజయ్ మరియు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



శేరలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి అనంతరం డ్రైనేజీ మరియు పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ గారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, దస్తగిరి, ఇమ్రాన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలు భూ పోరాటాలకు సిద్ధం కండి: సిపిఐ రామకృష్ణ




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ. సుభాష్ చంద్రబోస్ నగర్ మసీద్ బండ శాఖ నాలుగో మహాసభ ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు సిపిఐ మండల కార్యాలయం ఇజ్జత్ నగర్ లో ఎస్.కొండలయ్య అధ్యక్షతన జరిగింది..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి. సిపిఐ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తా అని చెప్పి మరిచిపోయింది. ఈ ప్రభుత్వమైనా డబల్ బెడ్ రూమ్లు ఇవ్వకపోతే ప్రభుత్వ భూమిలో భూ పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ పేదవానికి సొంతిల్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. 80 ఏళ్ల స్వతంత్ర దేశంలో ఇల్లు కోసం పోరాటాలు చేయడ కొరకు ప్రజలు కమ్యూనిస్టు పార్టీలో ఎర్రజెండళ్ళు పట్టుకొని కదం తొక్కుతా ఉన్నారు...

పేదలకు సొంతింటి కల నెరవేర్చి వరకు ప్రభుత్వంపై అల్పు ఎరుగని పోరాటాలు చేస్తామని సిపిఐ రామకృష్ణ అన్నారు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం పేరుకే గొప్ప గాని మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మౌలిక వసతులను ఏర్పాటు చేయకపోతే. ప్రజా ఉద్యమాలు తప్పవని రామకృష్ణ హెచ్చరించారు..

**నూతన కమిటీలను సిపిఐ రామకృష్ణ ప్రకటించారు**

సుభాష్ చంద్రబోస్ నగర్ శాఖ కార్యదర్శిగా బి నారాయణ సహాయ కార్యదర్శిగా సాయి తేజ మసీదు బండ శాఖ కార్యదర్శిగా సీనయ్య సహాయ కార్యదర్శిగా లక్ష్మణులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవనానికి భూమి పరిశీలన

**కోకపేటలో స్థలాన్ని పరిశీలించినలిరాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపుల ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం హైదరాబాద్ శివారులోని కోకపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఆయనతో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, నర్సింగి మాజీ కౌన్సిలర్ గోపాల గణేష్ కుమార్ మాజీ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని త్వరలోనే కలిసి నిధుల మంజూరు కృషి చేస్తాం అన్నారు. ఈ భవనం పూర్తి అయితే మున్నూరుకాపు కులానికి చెందిన పేద విద్యార్థులకు పెద్దగా ఉపయోగపడుతుంది. చదువులో ఉద్యోగాల్లో వారి అభివృద్ధికి తోడ్పడుతుంది. సభలు సమావేశాల నిర్వహణకు ఈ భవనం ఉపయుక్తంగా ఉంటుంది" అని తెలిపారు కుల



సమాజాభివృద్ధిలో భాగంగా ఈ ఆత్మగౌరవ భవనం వేగంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## పోచమ్మ బోనమెత్తిన మనాలి ఠాకూర్



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మే 25:

పాలకుర్తి మండలంలోని కుక్కలాగుడూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక ప్రజల భాగస్వామ్యం, భక్తిశ్రద్ధలతో సాగిన ఈ పవిత్ర కార్యక్రమం గ్రామం నలు మూలల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ విచ్చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, "అమ్మవారి బోనాలు మన సంస్కృతిలో ఒక అద్భుతమైన భాగం. ఈ తరహా సంప్రదాయ కార్యక్రమాలు నూతన తరానికి మానవీయ విలువలు, భక్తిశ్రద్ధల విలువను తెలియజేస్తాయి," అని పేర్కొన్నారు.కార్యక్రమం సందర్భంగా స్థానిక కళాకారులు పోచమ్మ అమ్మవారి పాటలతో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా కృషి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, యువత, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థులు మనాలి ఠాకూర్ ని అభినందించి, సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.



## శుభ కార్యాలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి





తాండూరు / మే 25 :

తాండూరులో జరిగిన వివిధ శుభ కార్యాలో ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం తాండూరు డివిజన్ పరిధి లో జరిగిన వివాహాలకు, శుభ కార్యాలో హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవి ఆశీసులు తీసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా





నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

గంగమ్మ తల్లి బోనాల సందర్భంగా మాట్లాడుతూఅమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కురుమ సాయిబాబా తెలిపారు .ఈ కార్యక్రమంలో వారి తోపాటు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,గ్రామస్తులు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది

## సింధూర విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఆపరేషన్ సిందూర్ విజయం త్రివిధ దళాలకు వందనం, పాకిస్తాన్ ఉగ్రవాదంపై భారత సైన్యం విజయదుందుభి మోగించింది. మన సైనికుల ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలకు దేశమంతా జేజేలు పలుకుతోంది.జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు , ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా...త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా మన దేశ ఐక్యతకు చిహ్నంగా తిరంగా యాత్రను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీచౌక్ వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది.

సైనికుల ధైర్యసాహసాలకు కృతజ్ఞతగా దేశభక్తిని చాటుకుంటూ ప్రతి ఒక్కరూ ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అనంతరం ఆర్మీ జవాన్ శివకి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అసెంబ్లీ ఇన్చార్జ్ భాణల లక్ష్మారెడ్డి డాక్టర్, మర్రి రామి రెడ్డి , మాజీ మంత్రివర్యులు నేరెళ్ళ ,ఆంజనేయులు ,మర్రి బాలకిషన్ ,బత్తిని దేవేందర్ ,బాబు రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు ,గంగారెడ్డి ,సాయిలు గారు మహిళా మోర్చ అధ్యక్షురాలు హారిక గారు సుజాత గారు అసెంబ్లీ ఇంచార్జ్ లింగారావు గారు వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఇంచార్జ్ రాజ్ మోహన్ రెడ్డి గారు పట్టణ అధ్యక్షులు రాజేష్ గారు మండల అధ్యక్షులు నర్సింలు గారు జనరల్ సెక్రెటరీ నరేష్ బీజేవైయం పట్టణ అధ్యక్షులు శంకర్ మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్ సీనియర్ నాయకులు నక్క గంగాధర్ , బాలరాజ్ , ప్యాలాల రాములు పోచయ్య రమేష్ ,గజానంద్, సాయిరెడ్డి,గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఏంసి డైరెక్టర్ కూతురి రిసెప్షన్‌లో పాల్గొన్న శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి :

లింగంపేట్ జివన్ఆర్ గార్డెన్స్‌లో ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బాణపూర్ లక్ష్మి నారాయణ కుమారుని వివాహ విందు కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ . ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి, లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు యువ నాయకులు పాల్గొనడం జరిగింది.

